కెరమెరి: జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్

జైనూర్: జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో ప్రభుదయ

సిర్పూర్(యు): తహసిల్ కార్యాలయంలో

తిర్యాణి: జడ్పీ పాఠశాలలో

వాంకిడి: తహసిల్ కార్యాలయంలో..

త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్

క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

కాగజ్‌నగర్: ఆర్డీవో కార్యాలయంలో ..

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- మహనీయుల వేషధారణలతో విద్యార్థుల ర్యాలీ
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

ఆసిఫాబాద్, జనవరి 26 : మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్,సర్దార్‌వల్లబాయ్ పటేల్ లాంటి ఎందరో త్యాగధనుల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నామని కలెక్టర్ హేమంత సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర వేడుకలకు ఎమ్మెల్యే కోవలక్ష్మి, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎస్పీ సురేశ్ కుమార్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావుతో కలిసి వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులకు, సిబ్బందికి ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకు ముందు జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమన్ని వివరించారు. మన దేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా రాజ్యాంగాన్ని రచించుకొని 1950 జనవరి 26న ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం అవతరించి 75 వసంతాలు పూర్తి చేసుకున్నదని గుర్తు చేశారు. దేశం కోసం తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేసిన త్యాగధనులందరికీ జోహర్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. అనేక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రంలో పౌర సమాజపు ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని జిల్లాలో పరిపాలన సాగుతుందన్నారు.

● జిల్లా కేంద్రంలో రెపరెపలాడిన జాతీయ జెండా

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి జెండా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ కార్యాలయం వద్ద జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, చైతన్య కళాశాల వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ఎస్పీ సురేశ్‌కుమార్,అటవీశాఖ కార్యాలయం వద్ద డీఎఫ్‌వో నీజర్‌కుమార్, సింగిల్ విండో కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ అలీబిన్‌హైమద్, ఏడీఏ కార్యాలయం వద్ద డీఏవో శ్రీనివాస్‌రావు, జీపీలో డీపీవో ఉమర్ హుస్సేన్, ఆర్ఎంపీ కార్యాలయం వద్ద రమేశ్, బైక్ అసోసియేషన్ వద్ద అధ్యక్షుడు వెంకటేశ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గాదవేని మల్లేశ్, గంధం శ్రీనివాస్, చిరువేరు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, వైస్ ఎంపీపీ మంగ పెంట య్య, జడ్పీటీసీ కోవ అరుణ, మాజీ సర్పంచ్ మార్సుకోల సరస్వతి, డీపీవో ఉమర్,డీఆర్‌డీవో సురేందర్, డీడీ రమాదేవి, నాయకులు నిజాం, శ్రీనివాస్, ఫయా జ్, అశోక్, రఫీక్, అ మన్,అశోక్,రవి, అన్సార్, సుగుణాకర్, జీవన్ , రాజ్‌కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

● అలరించిన విద్యార్థుల నృత్యాలు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కా ర్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు చేసిన నృత్యాలు కనువిందు చేశాయి. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నృత్యం చేసిన విద్యార్థులకు కలెక్టర్, ఎస్పీ సురేశ్‌కుమార్,ఆదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దా సరి వేణులు ప్రశంసా పత్రాలను అందజేశా రు. అమ్మదీవెన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఆవరణలో మజ్జిగ పంపిణీ చేశారు.

● జైనూర్ మండలంలో..

జైనూర్, జనవరి 26: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుదయ ,తహసీల్దార్ కార్యాలయంలో తిరుపతి, ఎంఈవో కార్యాలయంలో సుధాకర్, పోలీస్ స్టేషన్లో సీఐ మల్లేశ్, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి, వ్యవసాయశాఖ కార్యాలయంలో పవన్ కుమార్, బాలికల ఆశ్రమ పాఠ శాలలో సోనేరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవో శ్రీనివాస్ రెడ్డి, పీహెచ్‌సీ వైద్యుడు అశోక్,ఐకెపి ఏపీఎం సుజా త, ఐసీడీఎస్ కార్యాలయంలో ఇంద్ర, తమ కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో హెచ్‌ఎంలు జెండా ఆవిష్కరించారు ,ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావ్, ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ ,మండల కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, సీనియర్ నాయకుడు మెస్రం అంబాజీ రావు ,సహకార సంఘం చైర్మన్ కోడప హన్ను పటేల్ ,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆత్రం శంకర్ కోలం, సర్పంచ్‌లు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు గుల్షన్, కేరళ గ్రామర్ పాఠశాల ఇంచార్జ్ షేక్ అఖిల్, డాక్టర్ జమీల్, నరేందర్ పోలిపల్లి ,నజీముద్దీన్, మజర్, రాజు ఎంపీటీసీలు నాయకులు గోపీనాథ్ గిత్తే ,ఉత్తం తదితరులు పాల్గొన్నారు.

● ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్‌లో..

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 26: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాజుర గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయు డు మహేందర్‌రెడ్డి ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఉపాధ్యాయులు రాజన్న, విద్యాసాగర్, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ పూర్ణిమ, గ్రామస్తులు దాదాజీ, సాంబయ్య, అరుణ్, ప్రకాశ్, వెంకటేశ్ ఉన్నారు.

● మురిసిన మువ్వన్నెల జెండా

వాంకిడి, జనవరి26 : మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ కుల సంఘాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రముఖుల వేషధారణతో అందరినీ ఆకర్షించారు. అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థుల నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

● సిర్పూర్(యు)మండలంలో...

సిర్పూర్(యు)జనవరి 26 : గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని కార్యాలయాలతో పాటు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్ రమేశ్ జాతీయ జెండాను ఆవిలష్కరించారు. ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, మార్కెట్ మాజీ చైర్మన్ ఆత్రం భగ్వంత్‌రావ్, సింగిల్ విండో చైర్మన్ కేంద్రే శివాజీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొడసం ధర్మరావ్. సర్పంచ్ ఆత్రం వీణాబాయి, పోలీసు సిబ్బంది, కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

● సిర్పూర్(టీ)లో...

సిర్పూర్(టీ), జనవరి 26 : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. సిర్పూర్(టీ) జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి అజ య్ ఉల్లం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో మధులత, అటవీ శాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి పూర్ణచందర్‌రావు, అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్ర ధానోపాధ్యాయులు, వివిధ బ్యాంకులు, పోస్టాఫీసు, వెటర్నరీ కార్యాలయం, రైతువేదిక కా ర్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆనంతరం విద్యార్థులకు సిర్పూర్(టీ) న్యాయమూర్తి అజయ్ ఉల్లం నోట్‌బుక్స్, పెన్నులను అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ చునార్కర్ సువర్ణ, జడ్పీటీసీ నీరటి రేఖ, మండల ఉపాధ్యక్షుడు ఈర్ల సత్యనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యుడు కీజర్‌హుస్సేన్, ఎంపీటీసీలు సుహేల్ అహ్మద్, అఖీల్ అహ్మద్, పలు గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

● రెపరెపలాడిన జాతీయ జెండా

బెజ్జూర్, జనవరి 26 : మండల కేంద్రంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ భూమేశ్వర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డోకె రోజా రమణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విక్రమ్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ రాజుల నాయుడు, సహకర సంఘంలో చైర్మన్ కుర్సింగ ఓంప్రకాశ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హె చ్‌ఎం సునీత, ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం మారుబాయి, కస్తూర్బాలో ఎస్‌వో అరుణ, గ్రామ పంచాయతీలో సర్పంచ్ అన్సార్, ఆ యుర్వేద వైద్యశాలలో అసిస్టెంట్ వైద్యాధికారి అశోక్, ఆదివాసీ భవనంలో అధ్యక్షుడు సిడాం సకారాం, వాసవీ క్లబ్‌లో అధ్యక్షుడు శ్రీవర్ధన్, ఆలయ ప్రాంగణంలో అధ్యక్షుడు తంగెడిపల్లి మహేశ్, పు రుషోత్తం చారీ, రేంజ్ కార్యాలయంలో ఎఫ్ ఆర్‌వో దయాకర్, కళాశాలలో ప్రిన్సిపల్ రాజయ్యతో పాటు ఆయా గ్రా మాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీలు, తదితర సంస్థల్లో సంస్థ అధికారులు జా తీయ జెండాలను ఎగుర వేశారు. ఎంపీడీవో మాధవి, జడ్పీటీసీ పంద్రం పుష్పలత, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొండ్ర జగ్గాగౌడ్, కో–ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, ఎంపీటీసీలు వెంకన్న, ఫర్వీన్ సుల్తానా, నాయకులు డోకె వెంకన్న, పుల్లూరి సతీశ్‌కుమార్, నరేందర్ గౌడ్, జావీద్ అలీఖాన్. జాహిద్ హుస్సేన్, హకీం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● తిర్యాణి మండలంలో..

తిర్యాణి,జనవరి 26: మండలంలో గణ తంత్ర వేడుకలను శుక్రవారం అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. విద్య వనువుల కేంద్రంలో ఎంఈవో వెంకటేశ్వర స్వామి , జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంజయ్య, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ చుంచ శ్రీనివాస్, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మడావి శేకు, తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రహ్లద్, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ రమేశ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో తిరుమలేశ్వర్, ఐకెపీ కార్యాలయంలో ఏపీఎం సదానందం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మణ్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు కార్యాలయంలో మేనేజర్ శ్రీనివాస్‌తో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది, జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్చుకోల శ్రీదేవి, జడ్పిటిసి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

● రెబ్బెనలో..

రెబ్బెన, జనవరి 26: రెబ్బెన మండలం లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గోలేటి జీఎం కార్యాలయం, శ్రీ భీమన్న క్రీడామైదానంలో బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, తహశీల్ధార్ సమీర్, ఎంపీడీవో శ్రీనివాస్, ట్రాన్స్ కో ఏఈ ఇమ్రాన్, పీఏసీఎస్ సీఈవో సంతోశ్, సీఐ అల్లం నరేందర్, ఎస్ఐ చంద్రశేఖర్, పీహెచ్‌సీ డాక్టర్ సుజిత్, ఐకేపీ ఏపీఎం రాజ్‌కుమార్, ఎంఈవో వెంకటేశ్వర స్వామి, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకుడు సంగెం ప్రకాశ్‌రావు, హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పత్తెం రాజబాబు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, అర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రపాణి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లావుడ్య రమేశ్, గోలేటి పట్టణ అధ్యక్షుడు లావుడ్య పల్లాస్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌గౌడ్ లు జెండాలు ఆవిష్కరించారు.

● కెరమెరి మండలంలో..

కెరమెరి, జనవరి 26: మండలంలో గణతంత్ర వేడుకలను అధికారులు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు గ్రామపంచాయతీల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మున్నావార్ షరీఫ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ ఆర్వో సయ్యద్ మజారొద్దీన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విజయ్, పంచాయతీ కార్యాలయల్లో కార్యదర్శులు, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వివిధ పాఠశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల ప్ర జా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

● కాగజ్‌నగర్‌టౌన్‌లో..

కాగజ్‌నగర్ టౌన్ , జనవరి 26 : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ పార్క్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, ఎమ్మెల్యే నివాసం, ప్రజాకార్యాలయం, నౌగాం బస్తీలోని మాజీ ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తంరావు విగ్రహం వద్ద, తెలంగాణ తల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు జాతీయజెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కాశబోయిన సురేశ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజయ్య, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసం, డాడానగర్, అంబేద్కర్‌చౌక్ ,ఆయా కాలనీల్లో,ఎంపీడీవో,అటవీశాఖ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డీఎస్పీ, పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్, ఏటీడీవో, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల, పాఠశాలలు, విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంతో పాటు పలు పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్డీవో సురేశ్, తహసీల్దార్ కిరణ్‌లు విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు అందజేశారు.

● చింతలమానేపల్లిలో..

చింతలమానేపల్లి , జనవరి 26 మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్, కేజీబీవీ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గాయత్రి విద్యాలయం, రవీంద్రనగర్–1లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు, ప్రభుత్వ ఆసుప్రతి, ఫారెస్టు కా ర్యాలయంంతో పాటు ఆయా శాఖల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ నాగరాజ్‌గౌడ్, ఎంపీపీ డుబ్బుల నాన య్య, అధికారులతో కలిసి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీదేవి, కోఆప్షన్ సభ్యుడు నాజీమ్ హు స్సేన్, ప్రధానోపాధ్యాయులు ఆర్.దేవాజీ, జయరాజ్, కన్నయ్య ఎఫ్ఆర్‌వో రవీందర్, రౌతు దేవాజీ, శ్రీధర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

● పెంచికల్ పేట్‌లో..

పెంచికల్‌పేట్, జనవరి26: మండల కేంద్రంలోని ఆయా పాఠశాలలు, కార్యాలయాల్లో అధికారులు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జాజి మొగ్గ సుజాత, పోలీస్‌స్టేషన్లో ఎస్సై కొముర‌య్య, ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో రమేశ్‌బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నేహా తస్లిం, ఫారెస్ట్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎఫ్ఆర్‌వో సుధాకర్, రైతు వేదికలో ఏఈవో లావణ్య, ఐకెపి కార్యాలయంలో కోనయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయనిర్మల, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కావ్య, వివిధ గ్రామపంచాయతీల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో మామినతి పాఠశాల విద్యార్థులతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ తీశారు. గణతంత్ర వేడుకలు సందర్భంగా ఆటల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ వేషధారణతో విద్యార్థులు ఆకర్షణీయంగా నిలిచారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సముద్రాల సరిత, మండల కో ఆప్షన్ సాజిత్, ఎంపీటీసీ రాజన్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి, ప్రజా ప్రతినిధులు,నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● కౌటాలలో..

కౌటాల, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వొజ్జల మానిష్, పశువైద్యశాలలో వైద్యాధికారి శ్రీకాంత్, పీఏసీఎస్‌లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, ఎమ్మార్సీలో ఎంఈవో సోమయ్య, రైతు వేదికలో ఎంఈవో రాజేశ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, ఏడీఈ కార్యాలయంలో ఏడిఈ రాజేశ్వర్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై దేవిసింగ్, టీజీబీలో అకౌంటంట్ రాజేశ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలో పలు ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు భారీ ర్యాలీలు తీశారు. అనంతరం పాఠశాలల్లో పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పిల్లలకు, పెద్దలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడీవో నస్రుల్ల ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, ఎంఆర్ఐ దిలీప్, ఏపిఓ పూర్ణిమ, ఎంపిఓ మౌనిక, పీఏసీఎస్ సీఈవో రాజేశ్, ఎంపిటిసిలు శిరీష, మనీష్, వసంత్ రావు, మోతిరాం, కో ఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, ఉపసర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వసంత్ రావు, మాజీ ఎంపీపీ గంగా రాం, పిఏసిఎస్ డైరెక్టర్లు, నాయకులు నయీం అహ్మెద్, మధుకర్, గట్టయ్య, ప్రకాష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

● దహెగాంలో..

దహెగాం, జనవరి 26 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా పరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, సంస్థలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కవిత, వ్యవసాయ కార్యాలయంలో ఏవో వంశీకృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వర్ గౌడ్, ఐకెపీలో ఏపీఎం చంద్ర శేఖర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సనత్ కుమార్, సహకర సంఘంలో చైర్మన్ తిరుపతి గౌడ్, విద్యుత్ సబ్ సెంటర్‌లో ఏఈ రవీందర్, ప్రెస్‌క్లబ్‌లో జడ్పీటీసీ శ్రీరామారావు, బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రసాద్ రాజు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అమరేందర్, రైతు వేదికల వద్ద ఏఈవోలు, పాఠశాలల్లో హెచ్‌ఎంలతో పాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, అంగన్ వాడీలు, సంఘాల నాయకులు తదితరులు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు.

అమరులను మరిచిన అధికారులు

బోసిపోయిన తెలంగాణ అమరవీరు స్థూపం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువు భాసిన అమరవీరులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్మరించుకోడం అధికారులు, ప్ర జా ప్రతినిధులు మరిచిపోయారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి జరిగే స్వాతం త్ర్య,గణతంత్ర దినోత్సవ వేడుకలు, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భం గా జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్‌పార్కులో ఏర్పాటు చేసిన తెలంగాణ అమర వీరులకు నివా ళులర్పించడం జరుగుతూ వస్తుంది. కానీ శుక్రవారం గణతంత్ర దినోత్సవం రో జున అధికార యంత్రంగం తెలంగాణ అమరవీరులను మరిచిపోయి కనీసం స్థూపం వద్ద పూ లు కూడా పెట్టకపోవడంతో ఉద్యమకారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పోరాటాల ద్వారా వచ్చిన తెలంగాణలో అమరవీరులను స్మరించక పోవడం దారణంగా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సిర్పూర్(టీ): జూనియర్ సివిల్ కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి అజయ్ ఉల్లం

కౌటాల: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ విశ్వనాథ్

చింతలమానేపల్లి తహసిల్ కార్యాలయంలో..

బెజ్జూర్: జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ డోకె రోజారమణి

పెంచికల్‌పేట్‌లో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

- ఎఫ్ఆర్‌వో నిజాముద్దీన్

బాధితుడికి చెక్కు అందజేస్తున్న జడ్పీటీసీ శ్రీరామారావు, ఎఫ్ఆర్‌వో నిజాముద్దీన్

దహెగాం, జనవరి 26 : వన్య ప్రాణులకు ఉచ్చులు బిగించడం, కరెంట్ తీగలు పెట్టడం లాంటి చర్యలతో వన్య ప్రాణులకు హానీ తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జడ్పీటీసీ శ్రీరామారావు, ఎఫ్ఆర్‌వో నిజాముద్దీన్ అన్నారు. మండలంలోని కర్జీ గ్రామంలో శుక్రవారం అటవీశాఖ ఆధ్వర్యంలో వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యతని చెప్పారు. అడవుల అభివృద్ధిలో వన్య ప్రాణుల మనుగడ చాలా ప్రాముఖ్యత సంతరించుటుందని తెలిపారు. అడవులు వృద్ధి చెందితేనే సక్రమంగా వర్షాలు కురిసి రైతులకు పంటలు పండుతాయని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో నిప్పుపెట్టినట్లు ఎక్కడైనా ఎవరికైనా కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలని వారు కోరారు. అటవీ ప్రాంతాల్లో పులుల సంచారం ఉన్నందున అటవీ సమీప గ్రామాల ప్రజలు అటవీ ప్రాంతాలకు వెళ్లకూడదని సూచించారు. తప్పనిసరి వెళ్లాల్సి వస్తే గుంపులు గుంపులుగా వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా పులి దాడిలో పశువులు మృతి చెందిన సందర్భంగా పరిహారం మంజూరైనట్లు తెలిపారు. లోహ, కర్జి, దిగిడ గ్రామాలకు చెందిన వారి పశువులు మృతి చెందన 15 మంది బాధితులకు నష్ట పరిహారపు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్వో శ్రీధర్‌చారి, సర్పంచ్‌లు సంజీవ్, రాజన్న, రమేశ్, ఎఫ్ఎస్‌వోలు రవి, బాబు, ఎఫ్‌బీవోలు మధుకర్, సద్దాం పాల్గొన్నారు.

● వాంకిడిలో..

వాంకిడి, జనవరి 26 : అడవుల్లో సంచరించే మూగ జీవాలను వేటాడినా, విద్యుత్ తీగలు అమర్చి చంపితే కఠిన చర్యలు తీసుకుంటామని,ఆసిఫాబాద్ ఎఫ్ఆర్‌వో అప్పల కొండా హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని బంబార శివారులోని అటవీ ప్రాతంలో అటవీ శాఖ అధికారులు రోజువారీ గస్తీ నిర్వహించారు. గస్తీ నిర్వహిస్తున్న సమయంలో అడవికి ఆనుకొని ఉన్న చేనులో కుందేళ్లకు అమర్చిన ఉచ్చులను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకొని అమర్చిన నిందితుడు డోకే. సంజీవ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ ఆర్‌వో తెలిపారు. ఎఫ్ఎస్‌వో కె.లక్ష్మణ్,ఎఫ్ బీవో కె.సుమన్ ఉన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

కాగజ్‌నగర్ టౌన్ , జనవరి 26: సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్పీఎం) కార్మికులు,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రజా కార్యాలయంలో కార్మికులు, ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లులో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని, ఎవరు కూడా అధైర్యపడవద్దని భరోసానిచ్చారు. కార్మికుల, పట్టణంలో పొల్యూషన్ సమస్యలపై పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబును కలిసి విన్నవించనున్నట్లు తెలిపారు. నాయకులు చిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, వెకంటేశం, ఎస్పీఎం కార్మికులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న హెచ్‌ఎం

తిర్యాణి, జనవరి 26 : మండలంలోని పంగిడి మాదారం ఆశ్రమ పాఠశాలకు చెందిన పదో తరగతి చదువుతున్న టెకం సాయి ప్రసాద్ ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వ హించిన అథ్లెటిక్స్ పోటీలో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిపోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ తెలిపారు. ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరుగనున్న పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థిని హెచ్‌ఎం గోపాల్, సర్పంచ్ జంగు, ఎంపీటీసీ కేశవ్‌రావు తదితరులు అభినందించారు.